ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

● జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నడిగూడెం : సంపద వనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

మునగాల, ఆగస్టు 1: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం మండలంలోని కృష్ణానగర్‌లో నర్సరీని పరిశీలించారు. గ్రామంలో మొక్కనాటారు. ఆయన వెంట తాసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ దీన్‌దయాల్ ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం తనిఖీ చేశారు. నాగార్జున సాగర్ ఎడమ కాల్వ గట్టుపై ఏర్పాటు చేసిన సంపద వనాలను పరిశీలించారు. వీటి నిర్వహణను సక్రమంగా చేపట్టని ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ సురేశ్, ఈసీ శ్రీనివాసరావుకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆలస్యంగా వచ్చిన డాక్టర్ విద్యాసాగర్‌ను మందలించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను, కస్తూర్బా పాఠశాలను, స్థానిక ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. రైతు వేదికను సందర్శించి రైతులతో మాట్లాడారు.

తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

సూర్యాపేట : పోషణ్ అభియాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ని గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ నెల 1 నుంచి 7 వరకు తల్లిపాల ప్రాధాన్యతపై గర్భిణులు, బాలింతలకు వివరించాలన్నారు. జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి నరసింహారావు, షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి లత, వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలి

● రాష్ట్ర మలేరియా నియంత్రణ అధికారి అమర్

లక్ష్మవరంలో నీటి డ్రమ్మును పరిశీలిస్తున్న రాష్ట్ర మలేరియా అధికారి అమర్

హుజూర్‌నగర్‌రూరల్ , ఆగస్టు 1 : వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మలేరియా అడినషల్ డైరెక్టర్ అమర్ సూచించారు. గురువారం మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, లక్ష్మవరం గ్రామాన్ని డీఎంహెచ్‌ఓ కోటాచలంతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఆసుపత్రిలో నిర్వహించిన సమావేశంలో డెంగీ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్, ప్రోగాం ఆఫీసర్ నాజియా, మెడికల్ ఆఫీసర్ పుష్పలత, సబ్ యూనిట్ అధికారులు శ్రీనివాస్‌రాజు, రామకృష్ణ, పద్మ, నూర్జహాన్ బేగం, ఇందిరాల రామకృష్ణ ఉన్నారు.

మత్తు పదార్థాలను నిషేధించాలి : పీఓడబ్ల్యూ

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళలు, నాయకులు

నేరేడుచర్ల, ఆగస్టు 1 : రాష్ట్రంలో మద్యం, మత్తు పదార్థాలను పూర్తిగా నిషేధించాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, ప్రగతిశీల మహిళా సంఘం, పీడీఎస్‌యూ, పీవైఎల్, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం, డ్రగ్స్, మత్తు పదార్థాలు అరికడతామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సయ్యద్ హుస్సేన్, లక్ష్మి, పావని, సత్యమ్మ, శ్యామల, మరియమ్మ, రజాక్, గోపి, రంగయ్య, వినయ్, విజయలక్ష్మి , ఫాతిమ, అరుణాబాయ్ పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ప్రైవేటు ట్రావెల్స్ ..15 మందికి గాయాలు

నేరేడుచర్ల, (గరిడేపల్లి) ఆగస్టు 1 : ప్రైవేటు బస్సును లారీ ఎదురుగా ఢీకొనడంతో 15 మందికి తీవ్ర గాయాలైన ఘటన గరిడేపల్లి మండలం కీతవారిగూడెం పెట్రోల్ బంక్ వద్ద గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరానికి చెందిన 25 మంది సాయిబాబా భక్తులు ఈ నెల 24న ప్రైవేటు ట్రావెల్స్‌లో షిరిడీకి వెళ్లారు. షిరిడీ సాయి ఆలయంతో పాటు మార్గమధ్యంలో ఉన్న పలు ఆలయాలను దర్శించుకుంటూ తమ స్వగ్రామానికి బయల్దేరారు. నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామ శివారులో 125 అడుగుల సాయిబాబా స్తూపాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం విజయనగరం బయల్దేరారు. కీతవారిగూడెం శివారులోని పెట్రోల్ బంక్ వద్ద బస్సు అదుపు తప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. దాంతో బస్సు డ్రైవర్, సహాయకుడితో పాటు 13 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్‌తో రిలీవర్ క్యాబిన్‌లో ఇరుక్కోవడంతో పోలీసులు అతి కష్టం మీద వారిని బయటికి తీశారు. గాయపడిన వారిని హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు డ్రైవర్లతో పాటు మరో ప్రయాణికుడిని సూర్యాపేట జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, గరిడేపల్లి ఎస్ఐ సైదులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

● ట్రాన్స్‌కో డీఈ వెంకట కృష్ణయ్య

నేరేడుచర్ల, ఆగస్టు 1 : పట్టణంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ట్రాన్స్‌కో డీఈ వెంకట కృష్ణయ్య అన్నారు. గురువారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో వినియోగదారులు, వ్యాపార సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వినియోగదారులు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. పట్టణంలో లోఓల్టేజీ సమస్య అధికంగా ఉందని పలువురు వినియోగదారులు ఆయన దృష్టికి తేగా సమస్యను పరిష్కరించాలని ఏఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొన్నా సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వినియోగదారులు ఫిర్యాదు చేశారు. సమావేశంలో ఏడీ సక్రునాయక్, ట్రాన్స్‌కో ఏఈలు పందిరి శ్రీనివాస్, నరసింహానాయక్, నగేశ్, కిరాణం అసోసియేషన్ పట్టణాధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్‌రావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలిశెట్టి వినయ్‌కుమార్, అలక సైదిరెడ్డి, మాశెట్టి మోహన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I MALI SRINIVASA REDDY S/O. PRATHAPA REDDY (OLD NAME) R/O H.NO. 6-2-481, PLOT NO.39, SLN SWAMY COLONY, HYDERABAD ROAD NALGONDA TOWN AND DISTRICT, TELANGANA STATE. I HAVE CHANGED MY NAME AS **MALI SRINIVAS REDDY** S/o. MALI PRATHAPA REDDY (NEW NAME)

CHANGE OF NAME
I MALI SUSMITHA (OLD NAME) R/o. H.NO. 6-2-481, PLOT NO.39, SLN SWAMY COLONY, HYDERABAD ROAD NALGONDA TOWN AND DISTRICT, TELANGANA STATE. I HAVE CHANGED MY NAME AS **LOKASANI SUSMITHA** (NEW NAME)

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, ప్రైరత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, ప్రోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

ఇతర 4 లైన్ల క్లాసిఫైడ్స్ కు 200/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ

మిర్యాలగూడలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

దేవరకొండ : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు

చండూరులో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఆడబిడ్డలకు అవమానంపై ఆందోళనలు

అసెంబ్లీలో మహిళ ప్రజాప్రతినిధులు సబితాఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిపై సీఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలపై నిరసన

జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మల దహనం

నల్లగొండ రూరల్, ఆగస్టు 1: అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను కించపర్చిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కులు బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల వద్ద తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాసర్‌తో నిరసన తెలిపి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మహిళ ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు దేప వెంకట్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలీ, ఐసీడీఎస్ మాజీ ఆర్వో మాలె శరణ్యారెడ్డి, కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, ఎంబీసీ కులాల జాతీయ నాయకుడు కొండూరు సత్యనారాయణ, నాయకులు సింగం రామ్మోహన్, రవీందర్‌రావు, ఐతగోని యాదయ్య, మారగోని గణేశ్, జమాల్ ఖాద్రీ, యుగేంధర్‌రెడ్డి, రంజిత్ ,జ్యోతి, కొప్పుల విమలమ్మ, మెరుగుగోపి, బడుపుల శంకర్, కృష్ణయ్య, గంజి రాజేందర్, బొమ్మరబోయిన నాగార్జున, వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బొజ్జ వెంకన్న, శ్రీను,మున్నా, బషీర్ పాల్గొన్నారు .

అడ్డుకున్న పోలీసులు

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే క్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మెరుగు గోపి చేతిలో ఉన్న దిష్టిబొమ్మను పోలీసులు బలవంతంగా లాక్కోని వ్యాన్‌లో వేసే క్రమం స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణులు దిష్టిబొమ్మను చేరో వైపు లాగడంతో కొంతభాగం కార్యకర్తల చేతికి రావడంతో నాయకులు ఆ దిష్టిబొమ్మను అక్కడే దహనం చేశారు.

మహిళలకు క్షమాపణ చెప్పాలి

నకిరేకల్ : సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు క్షమాపణలు చెప్పాలని మాజీ జడ్పీటీసీ మాదధనలక్ష్మీనగేశ్ డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కించపర్చడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రామన్నపేట మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, నకిరేకల్, కేతేపల్లి మండలాధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకన్న, చౌగోని శంకర్, దైద పరమేశ్, యూసుఫ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఖరి గర్హనీయం : మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి దురహంకారంతో వ్యవహరిస్తున్నారని, వారి వైఖరి గర్హనీయమని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గురువారం అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమానపర్చడాన్ని నిరసిస్తూ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ మహిళ ఎమ్మెల్యేలు అయిన సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిని అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. దిష్టిబొమ్మను పార్టీ కార్యాలయం నుంచి ఊరేగింపుగా సాగర్‌రోడ్డు మీదకు తీసుకొచ్చి దగ్ధం చేసేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దాంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆంగోతు లలితా హాతీరాంనాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్, మహిళ నాయకురాలు ఎండీ.షహనాజ్‌బేగం, కౌన్సిలర్లు కుర్ర చైతన్య, తిరుమలగిరి స్వర్ణలత, బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణాధ్యక్షురాలు పెండ్యాల పద్మ, కోదాటి రమా, ఎండీ.షోయబ్, వజ్రం, ఆంజనేయరాజు, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

రాచకొండ శ్రీనివాస్, నకిరేకల్, కేతేపల్లి మండలాధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకన్న, చౌగోని శంకర్, దైద పరమేశ్, యూసుఫ్ పాల్గొన్నారు.

దేవరకొండలో..

చందంపేట(దేవరకొండ): దేవరకొండ ఆర్టీసీ బస్టాండ్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డిండి మాజీ ఎంపీపీ మాధవరం సునీతాజనార్దన్‌రావు మాట్లాడుతూ సీఎం హోదాలో ఉండి మహిళా ప్రజాప్రతినిధుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మి, భారతమ్మ, వెంకటమ్మ, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, సత్తార్, కుంభం నరేశ్, పొట్ట మధు, తులసీరాం పాల్గొన్నారు.

చండూరులో..

గట్టుప్పల్(చండూరు) : అసెంబ్లీలో మహిళా ప్రజా ప్రతినిధులపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చండూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం మహిళా ప్రజాప్రతినిధికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమా ండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తోకల వెంకన్న, కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, బొడ్డు సతీశ్ కుమార్ పాల్గొన్నారు.

హాలియాలో..

హాలియా : హాలియా ప్రధాన సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉండి మహిళలను అగౌరవ పర్చడం సరైనది కాదు అన్నారు. బీఆర్ఎస్ మహిళా కార్యకర్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను చెప్పుతో కొట్టి నిరసన తెలిపారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, రవినాయక్, పట్టణాధ్యక్షుడు వడ్డె సతీశ్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్ నాయక్, సురభీ రాంబాబు, దొరేపల్లి వెంకన్న, సుశీల్ నాయక్, సైదాచారి, బొమ్మిశెట్టి ఆంజనేయులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ధర్నా చేస్తున్న మాజీ జడ్పీటీసీ మాద ధనలక్ష్మి, మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్

హాలియాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగిస్తున్న మహిళలు, బీఆర్ఎస్ నాయకులు

సీత్యాతండాలో తీజ్ వేడుకలు

తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

మిర్యాలగూడ, ఆగస్టు 1: మండలంలోని సీత్యాతండాలో బంజారా సంఘం అధ్యక్షుడు ధనావత్ చిట్టిబాబునాయక్ ఆధ్వర్యంలో తీజ్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గిరిజనులు యువతులు, ధనావత్ సామనాయక్, ధనావత్ బీమానాయక్, రంగా, నర్సింహ, కిషన్, సక్క, హాతీరాం, లచ్చు, రవి పాల్గొన్నారు.

కాచం కృష్ణమూర్తి ఆశయ సాధనకు కృషి చేయాలి

● వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు

బొడ్రాయిబజార్, ఆగస్టు 1 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, దున్నే వాడికే భూమి కావాలని సాగిన పోరులో అగ్రభాగాన నిలిచిన కాచం కృష్ణమూర్తి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముల్కలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ భవన్‌లో కృష్ణమూర్తి వర్ధంతి నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా ఆఫీస్ బేరర్స్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగు జానయ్య, పోసనబోయిన హుస్సేన్, కడెం కుమార్, గుంజ వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

కళాకారులకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలి : పీఎన్ఎం

మాట్లాడుతున్న పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

హుజూర్‌నగర్, ఆగస్టు 1: రాష్ట్రంలోని కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు, పింఛన్, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పీఎన్ఎం జిల్లాస్థాయి నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మన దేశంలో జరిగిన అన్ని పోరాటాల్లో ప్రజా నాట్య మండలి కీలక పాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో పీఎన్ఎం, సీపీఐ నాయకులు ధూళిపాల ధనుంజయ్, వెంకటేశ్వర్లు, రాములు, శ్రీనివాస్, సూర్యనారాయణ, మల్లయ్య, అన్నమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

హుజూర్‌నగర్, ఆగస్టు 1 : పట్టణంలో జరుగుతున్న సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణంలో నాణ్యత పాటించాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి సూచించారు. గురువారం పట్టణంలో పలు వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.

నేరేడుచర్ల ఎంపీఓగా హరిసింగ్

నేరేడుచర్ల, ఆగస్టు 1 : మండలం పంచాయతీ అధికారిగా హరిసింగ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీఓగా పని చేసిన విజయకుమారి నడిగూడెం మండలానికి బదిలీ కాగా మోతే ఎంపీఓగా ఉన్న హరిసింగ్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

'గ్రామ కంఠం భూమిని కాపాడాలి'

చిలుకూరు, ఆగస్టు 1: మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో ఉన్న గ్రామ కంఠం భూమిని కాపాడాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి ధర్నా నిర్వహించారు. గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు కార్యాలయంలోకి వెళ్లి ఆయనతో వాగ్వాదానికి దిగారు. గ్రామకంఠం భూమిని కొంతమంది ఆక్రమిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎస్ఐ సురభి రాంబాబుగౌడ్, ఎంపీడీఓ గిరిబాబు గ్రామానికి చేరుకొని వారితో మాట్లాడి జీపీ కార్యాలయ తాళాలు తీయించారు. కార్యక్రమంలో బెజవాడ వెంకటేశ్వర్లు, రెమిడాల రాజు, జయసుధ, వెంకటయ్య, కోటయ్య, అంజిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

నల్లగొండ డీఎంహెచ్‌ఓగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

నీలగిరి,ఆగస్టు 1 : నల్లగొండ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా డాక్టర్ పుట్ల శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా డీఎంహెచ్‌ఓగా పని చేస్తున్న శ్రీనివాస్ సాధారణ బదిలీల్లో భాగంగా నల్లగొండకు బదిలీ అయ్యారు. 1998లో మెడికల్ ఆఫీసర్‌గా నియమితులై నారాయణరావుపేటలో పనిచేశారు. అనంతరం 2005లో నిలోఫర్‌లో డీసీహెచ్ విద్యను అభ్యసించి సివిల్ సర్జన్‌గా పదోన్నతి పొంది డీఎంహెచ్‌ఓగా పనిచేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో సమయంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా క్రియాశీలకంగా పనిచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. డీఎంహెచ్‌ఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు నివాళి

మిర్యాలగూడ టౌన్, ఆగస్ట్ 1 : మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్‌కు చెందిన కేతినేని సాయిదాస్ దశ దిన కర్మ స్థానిక కేఎస్ఎ గార్డెన్స్‌లో గురువారం జరిగింది.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి పాల్గొని సాయిదాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట దామరచర్ల మాజీ జడ్పీటీసీ అంగోతు లలితాహాతీరాంనాయక్, బోగవెల్లి వెంకటరమణచౌదరి ఉన్నారు.

వ్యవసాయ మోటర్ల కేబుల్ చోరీ

చిట్యాల, ఆగస్టు 1 : మండలంలోని గుండ్రాంపల్లిలో బుధవారం రాత్రి దాదాపు 40 వ్యవసాయ బావుల వద్ద వ్యవసాయ మోటర్లకు సంబంధించిన కేబుల్ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లారు. గతంలో కూడ ఇలా పలుమార్లు దొంగతనాలు జరిగినట్లు బాధితులు తెలిపారు. దొంగలను గుర్తించి మరోసారి ఇలా జరుగకుండా చూడాలని వారు కోరారు. ఈ మేరకు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

నల్లగొండ రూరల్, ఆగస్టు 1: మండలంలో 12 మంది పంచాయతీ కార్యదర్శుల బదిలీలు అయ్యారు. అనంతరం పంచాయతీ కార్యదర్శిని అన్నారెడ్డిగూడేనికి, కంచనపల్లి కార్యదర్శి రేహాన బేగాన్ని పాతూరుకు, అన్నారెడ్డి గూడెంలో పనిచేసిన రేణుకను చిన్నసూరారకు బదిలీ చేశారు. అలాగే జీ చెన్నారం –ఎస్‌కే మహమూద్ షారూక్, అనంతారం–పి.ఆశ, ఖుదావాన్‌పూర్–జాన కీరాములు, గుండ్లపల్లి– పి.ప్రియాంక, కంచనపల్లి– స్వరూప, చందనపల్లి– ఉషశ్రీ, ఖాజీ రామారం– రాజేశ్వరి, దండంపల్లి–పుష్ప, పెద్ద సూరారం– అనిల్ కుమార్ నియమితుల య్యారు. వీరంతా గురువారం విధుల్లో చేరారు.

తల్లి పాల వారోత్సవాలు షురూ

నీలగిరి, ఆగస్టు 1: ముర్రుపాలతో శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని సావర్కర్‌నగర్‌లోని దయానంద్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. అన తంరం గర్భిణులు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన క